నారాయణ దైవజ్ఞ విరచిత

# ముహూర్తమార్తాండము



దైవజ్ఞ శిరోమణి

డా॥ ముదుండి విశ్వనాథరాజు Ph.D.

# విషయ సూచిక


**1. త్యాజ్య ప్రకరణము**

| | | |
|---|---|---|
| 1. | మంగళాచరణము | 1 |
| 2. | శుభకార్య త్యాజ్యము | 1 |
| 3. | శుభకార్యములలో ఉపగ్రహ దోషము | 2 |

**2. నక్షత్ర ప్రకరణము**

| | | |
|---|---|---|
| 1. | నక్షత్రముల స్వాములు | 3 |
| 2. | నక్షత్రములకు స్థిరాది సంజ్ఞలు | 3 |
| 3. | ధ్రువాది సంజ్ఞల పట్టిక | 4 |
| 4. | పగలు రాత్రి ముహూర్తములు | 4 |
| 5. | స్పష్టార్థ చక్రము | 5 |

**3. సంస్కార ప్రకరణము**

| | | |
|---|---|---|
| 1. | ప్రథమ రజోదర్శన శుభాశుభ ఫలము | 6 |
| 2. | గర్భాధానముహూర్తము | 7 |
| 3. | పుంసవన సీమంతోన్నయన ముహూర్తము | 7 |
| 4. | జాతకర్మ నామకరణ ముహూర్తము | 8 |
| 5. | కర్ణవేధ ముహూర్తము | 10 |
| 6. | అన్నప్రాశన ముహూర్తము | 10 |
| 7. | చూడాకరణముహూర్తము | 11 |
| 8. | వర్ణ క్రమానుసారము ప్రశస్త వారములు | 12 |
| 9. | వ్యక్తికాల విశేషములలో క్షౌరకర్మ | 12 |
| 10. | సామాన్యక్షౌర ముహూర్తము అక్షరారంభముహూర్తము | 13 |
| 11. | ద్విజాతులకు ఉపనయన కాలము | 13 |
| 12. | ఉపనయనములో గురుశుద్ధి | 14 |
| 13. | ఉపనయన ముహూర్త వేదాధిప గ్రహశుద్ధి | 15 |
| 14. | ఉపనయనములో లగ్నభంగము, విద్యారంభ ముహూర్తము | 15 |
| 15. | కేశాంతకర్మ, మౌంజీవిసర్జనము, ఛురికాబంధనముహూర్తము | 16 |

**4. వివాహ ప్రకరణము**

| | | |
|---|---|---|
| 1. | వరకన్యల మేలాపకములో గుణములు | 17 |
| 2. | వశ్యము – తార – యోని | 17 |
| 3. | యోని – యోనివైరము | 18 |
| 4. | రాశీశుడు – గ్రహమైత్రి – గణము | 19 |
| 5. | భకూటము | 20 |
| 6. | గణ గ్రహమైత్రి – నాడి ఆది దోషముల పరిహారము | 20 |
| 7. | నాడీ దోషము | 20 |
| 8. | నాడీ విచారము | 21 |
| 9. | నాడీ పరిహారము | 21 |
| 10. | వర్ణవశ్య తారయోని గుణవిచారము | 22 |
| 11. | గ్రహమైత్రి గణగుణములు | 23 |

| | | |
|---|---|---|
| 12. | భకూట నాడీగుణములు | 24 |
| 13. | వధూవరుల వివాహసమయము | 24 |
| 14. | వివాహ-గ్రాహ్య-త్యాజ్య నక్షత్రములు-వేధలు | 25 |
| 15. | కర్మవిశేషముతో వేధ నిర్ణయము | 25 |
| 16. | వేధభంగము-లత్తాదోషము | 26 |
| 17. | వివాహ త్యాజ్యము | 27 |
| 18. | సంధిదోషము-గ్రహణ త్యాజ్యము-గండాంతదోషము | 27 |
| 19. | యామార్ధ-కులిక-కాల-కంటక-యమఘంటదోషములు | 29 |
| 20. | పగలు వదలవలసిన ముహూర్తము (కులికము)లు | 29 |
| 21. | రాత్రి వదలవలసిన కులికములు | 29 |
| 22. | దుర్ముహూర్తము-క్రాంతి సామ్యము-మృత్యుయోగము | 30 |
| 23. | నక్షత్రముల విషఘడియలు | 31 |
| 24. | విషఘటీసాధనము - దానిపరిహారము | 32 |
| 25. | వారవిషఘడియలు | 33 |
| 26. | వివాహ లగ్నములో శుభాశుభ గ్రహములు | 33 |
| 27. | దోష పరిహారము | 33 |
| 28. | ద్వాదశ భావకథనము | 34 |
| 29. | కర్తరీ దోషపరిహారము | 36 |
| 30. | పంచకదోష పరిహారము | 37 |
| 31. | లగ్నవాంశశుద్ధి దాని పరిహారము | 37 |
| 32. | ఉదయాస్తశుద్ధి-హోరా సాధనము | 39 |
| 33. | జామిత్రదోష పరిహారము | 41 |
| 34. | గ్రహదృష్టి - షడ్వర్గకథనము | 41 |
| 35. | షడ్వర్గ సాధనము | 42 |
| 36. | తాత్కాలిక సూర్యుడు-ఇష్టకాల సాధనము | 43 |
| 37. | గోధూలి లగ్న కథనము | 45 |
| 38. | వివాహ వేదిక అంగముహూర్తము | 46 |
| 39. | వధూప్రవేశముహూర్తము | 46 |
| 40. | వసతిగృహవాసఫలము | 47 |
| 41. | పురర్భూ వివాహముహూర్తము | 47 |
| 42. | సంస్కారములలో వివిధ చారములు | 48 |
| 43. | వివాహము తర్వాత వర్జ్యము | 49 |
| 44. | ధార్మి కార్యములు-విషకన్యాయోగము | 50 |
| 45. | పురుషులకు మూలాది నక్షత్రఫలము | 50 |
| 46. | సంస్కార విషయము | 51 |
| 47. | ప్రద్యుద్వాహవిచారము | 52 |
| 48. | వివాహము నిశ్చయమైన తర్వాత సూతకవిచారము | 52 |
| 49. | సూతకములో విశేష విచారము | 53 |
| 50. | జన్మాశౌచము సింహస్థగురు విచారము | 53 |
| 51. | నామరాశి జన్మరాశుల విషయము | 53 |
| 52. | మేలాపకమునకు నామనక్షత్ర జ్ఞానము | 54 |

## 5. అగ్న్యాధాన ప్రకరణము


| | | |
|---|---|---|
| 1. | అగ్న్యాధాన ముహూర్తము | 55 |
| 2. | అగ్నిహోత్ర నక్షత్రములు | 55 |
| 3. | అగ్నిహోత్ర లగ్నములు | 55 |
| 4. | అగ్నిహోత్రమునకు గ్రహస్థితి | 55 |


## 6. గృహ ప్రకరణము


| | | |
|---|---|---|
| 1. | గ్రామ శుభాశుభ విచారము | 56 |
| 2. | కాకిణీ విచారము | 57 |
| 3. | భూప్లవ విచారము | 57 |
| 4. | శుభాశుభ జ్ఞానము | 58 |
| 5. | దిక్సాధనము-గృహారంభముహూర్తము | 59 |
| 6. | వృషవాస్తు చక్రము | 59 |
| 7. | గృహద్వార విచారము | 60 |
| 8. | అయభేదముతో గృహద్వారవిచారము | 61 |
| 9. | రాశిభేదముతో గృహద్వారవిచారము | 62 |
| 10. | గృహముఖవేధ పరిహారము | 62 |
| 11. | నక్షత్రరాశి జ్ఞానము | 63 |
| 12. | గృహనామాక్షర సంఖ్య ఫలము | 64 |
| 13. | గృహగుణ విచారము | 64 |
| 14. | గృహసూత్ర సాధనము | 67 |
| 15. | శంకుశిలాన్యాస కథనము | 67 |
| 16. | గృహద్వార విచారము | 67 |
| 17. | స్నానభోజనాది స్థానములు | 68 |
| 18. | ఆయాది విచారము | 69 |
| 19. | గృహములో అపూర్వ సపూర్వప్రవేశము | 69 |
| 20. | గృహములో లగ్నశుద్ధి-వామరవి విచారము | 70 |


## 7. యాత్రా ప్రకరణము


| | | |
|---|---|---|
| 1. | యాత్రాకాల జ్ఞానము | 71 |
| 2. | వారనక్షత్ర తిథుల దిక్శూలలు | 71 |
| 3. | దిగ్ద్వార నక్షత్రము పరిఘగండము-సర్వదిగ్గమన నక్షత్రము పరిఘపరిహారము | 72 |
| 4. | నిందిత నక్షత్రములు | 73 |
| 5. | యాత్రలో అయనవిచారము అడలవిడల యోగము | 74 |
| 6. | వారశూల దిక్శూల సాధనము | 74 |
| 7. | యాత్రలో విడువదగినవి-దిశలకు స్వామి | 75 |
| 8. | లలాట యోగఫలము | 75 |
| 9. | యాత్రలో హానికరయోగము-జన్మనక్షత్రము | 76 |
| 10. | యాత్రలో శుభయోగము | 77 |
| 11. | యాత్రలో శుభాశుభగ్రహములు | 77 |
| 12. | సమ్ముఖ బుధ శుక్ర పరిహారము | 78 |
| 13. | సమ్ముఖశుక్ర పరిహారము-యాత్రానియమము | 78 |

| | | |
|---|---|---|
| 14. | యాత్రలో అశుభశకునములు | 80 |
| 15. | శుభాశుభ శకునములు | 81 |
| 16. | అశుభశకునముల శుభత్వము అశుభశకున పరిహారము | 82 |
| | **8. మిశ్రప్రకరణము** | |
| 1. | రాజ్యాభిషేకము సురప్రతిష్ఠా ముహూర్తము | 83 |
| 2. | పురుషుల భూషణధారణము-క్రయ విక్రయముహూర్తము | 84 |
| 3. | పంచకములలో వర్జ్యకర్మలు-సేవ సన్యాసముహూర్తములు | 84 |
| 4. | కృషికర్మ ముహూర్తము | 85 |
| 5. | కృషికర్మలో లాంగలచక్రము బీజవపనము ఫణిచక్రము - ధాన్య ఛేదనము | 85 |
| 6. | నవాన్న భక్షణము-నృత్యసంగీత ముహూర్తములు | 86 |
| 7. | పశుకర్మ ముహూర్తము | 86 |
| 8. | అశ్వకర్మ ముహూర్తము | 87 |
| 9. | తైలమర్దన విషయము | 87 |
| 10. | ఆమలక ఫలస్నానములో నిషేధము ప్రసూతి స్నానము | 88 |
| 11. | వైద్యక కర్మ | 88 |
| 12. | రోగావధి-రోగవిముక్త స్నానము | 89 |
| 13. | ఋణవ్యవహార ముహూర్తము | 89 |
| 14. | నష్టద్రవ్యప్రాప్తి-ద్రవ్య సంగ్రహము మంత్రగ్రహణము - వృక్షారోపణము | 90 |
| 15. | జలాశయారంభము రాజదర్శనము పౌష్టిక కర్మ | 90 |
| 16. | శపధ గ్రహణము | 90 |
| 17. | కర్మవిశేష స్థానవిశేషములలో గురు శుక్రాస్త దోషము | 91 |
| 18. | తీర్థయాత్రలో నిషేధము-ప్రేతక్రియ | 92 |
| | **9. అనాధ్యాయ ప్రకరణము** | |
| 1. | అనాధ్యాయ వివరణము | 93 |
| 2. | అనాధ్యాయ నిర్ణయము | 93 |
| 3. | నైమిత్తిక అనాధ్యాయము | 95 |
| 4. | అనాధ్యాయ విశేషము | 95 |
| 5. | ప్రదోష అనాధ్యాయము | 96 |
| | **10. పల్లీ సరట ప్రకరణము** | |
| 1. | పల్లీ సరటారోహణ ఫలము | 97 |
| | **11. గోచార ప్రకరణము** | |
| 1. | జన్మరాశి నుండి గ్రహముల శుభాశుభత్వ ఫలము | 98 |
| 2. | గ్రహముల పరస్పర వేధస్థానము | 98 |
| | **12. సంక్రాంతి ప్రకరణము** | |
| 1. | రాశి భేదముతో సంక్రాంతి పుణ్యకాల ఫలము | 100 |
| 2. | అధికమాస, క్షయమాస లక్షణము | 100 |
| | **13. గ్రంథకర్త పరిచయ ప్రకరణము** | |
| 1. | జన్మస్థానము - కులగోత్రములు | 102 |
| 2. | గ్రంథమాహాత్మ్యము | 102 |
| 3. | రచనాకాలము - రచనా ఉద్దేశము | 102 |

# 1. త్యాజ్య ప్రకరణము

## మంగళాచరణము

సిందూరోల్లసితమిభేన్ద్ర వక్త్రమమ్బాం
శ్రీవిష్ణుం వియతిచరాన్గురూన్ప్రణమ్య
బహ్వర్థం విబుధముదే లఘుం ముహూర్త
మార్తణ్డం సుగమమహం తనోమి సిద్ధ్యై ॥ 1

సింధూరవర్ణముతో శోభించుచున్న గజాననుడైన శ్రీగణేశుని, సరస్వతిని, శ్రీవిష్ణువును, సూర్యాది నవగ్రహములను, శాస్త్రజ్ఞానమును కలిగించు గురుజనులను భక్తిపూర్వకముగా నమస్కరించి నారాయణ దైవజ్ఞుడనైన నేను విద్వాంసుల ప్రసన్నతను పొందుటకు అనేక అర్థములతో కూడినప్పటికి సరల శబ్దములతో కార్యసాఫల్యము పొందుటకు ముహూర్త మార్తండమను పేరు గల లఘు (చిన్న) గ్రంథమును రచించు చున్నాను.

## శుభకార్య త్యాజ్యములు

శ్లో॥ యామార్ధం కులికం దినర్ధిమవమం పూర్వం దలం పారిఘం
విష్టిం వైధృతిపాత సంక్రమగణం గండాంతమేకార్గలమ్
కృష్ణానంగచతుర్దినం రవిశశిక్రాంత్యో: సమత్వం ఖలాం
హోరాం రాత్రిదినార్ధకే క్షయదినం పిత్రోర్జనన్యార్తవమ్ ॥ 2

యామార్ధము, కులికము, తిథివృద్ధి, తిథిక్షయము, పరిఘయోగ పూర్వార్ధము, భద్ర, వైధృతి, వ్యతీపాతయోగము, గండాంతము, ఏకార్గల దోషము, కృష్ణ త్రయోదశి నుండి శుక్లపాద్యమివరకు, సూర్యచంద్రుల క్రాంతి సామ్యము, పాపగ్రహ హోర రాత్ర్యర్ధము, దినార్ధము, మాతాపితల శ్రాద్ధ దినము, ఋతు మతికాలము వీటిని శు భకార్యములలో వదిలిపెట్టవలెను.

మాసాద్యంజనిసమ్భవం గ్రహనభం చండాయుధం దుఃక్షణం
జ్యేష్ఠం పూర్వభవస్య పాపయుగితైష్యర్క్షాణి విద్ధం చ భమ్
ఊనాఖ్యాధికమాసకౌ యుతిషు విన్యాశూవ గండాంతిషు
త్ర్యకార్ధాఙ్కరసర్తుపూర్వఘటికా భానాం విషాఖ్యాఘటీః॥ 3

జన్మమాసము, జన్మతిథి, జన్మనక్షత్రము, గ్రహనక్షత్రము, చండాయుధ దోషము, దుష్టముహూర్తము, ప్రథమ సంతానమునకు జ్యేష్ఠమాసము, పాప గ్రహముతో కూడిన నక్షత్రము, పాపగ్రహమైన నక్షత్రము, పాపగ్రహ విద్ధ

# 2. నక్షత్ర ప్రకరణము

## నక్షత్రముల స్వాములు

**భేశా దస్రయమాగ్ని కేన్దుగిరిశా: ప్రోక్తా అదిత్యంగిరా:**
**సర్పా: కవ్యభుజో భగోఽ ర్యమరవీ త్వష్టాసమీర: క్రమాత్**
**ఇంద్రాగ్నీ త్వథ మిత్ర ఇంద్రనిరృతిర్నీరంచవిశ్వే విధి:**
**వైకుంతో వసుపాశ్యజైక చరణాహిర్బుధ్న్య పూషాభిధా॥** 1

అశ్విని–అశ్వినీ కుమారులు;భరణి–యమరాజు; కృత్తిక–అగ్ని; రోహిణి–బ్రహ్మ; మృగశిర–చంద్రుడు; ఆర్ద్ర–శివుడు; పునర్వసు–అదితి; పుష్యమి–గరుడుడు; ఆశ్లేష–సర్పము; మఘ–పితరుడు; పుబ్బ–భగుడు; ఉత్తర–అర్యమ; హస్త–సూర్యుడు; చిత్త–త్వష్ట; స్వాతి–వాయువు; విశాఖ–ఇంద్రుడు; అనూరాధ–సూర్యుడు; జ్యేష్ఠ–ఇంద్రుడు; మూల–రాక్షసుడు; పూర్వాషాఢ–జలము; ఉత్తరాషాఢ–విశ్వేదేవుడు; శ్రవణ–విష్ణువు; ధనిష్ఠ–వసువు; శతభిష–వరుణుడు; పూర్వాభాద్ర–అజపాదనామక సూర్యుడు; ఉత్తరాభాద్ర–అహిర్బుద్న్యుడు; రేవతి–పూషానామక సూర్యుడు; వీరు నక్షత్రస్వాములు.

## నక్షత్రములకు స్థిరాది సంజ్ఞలు

**బ్రహ్మంత్ర్యుత్తరయుగ్ధ్రువం స్థిరమథో పూర్వా మఘా యామ్యభం॥**
**క్రూరోగ్రం శ్రవణత్రయాదితియుతా స్వాతీచరాఖ్యా చలా**
**దస్రార్కాభిజిదీజ్యభం లఘు తథాక్షిప్రం చ మైత్రాంతిమేం**
**దుత్వాష్ట్రం మృదుమైత్రమగ్నిభవిశే మిశ్రే చ సాధారణే ॥** 2

రోహిణి, ఉత్తరాత్రయం, (ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర) ఇవి ధ్రువ మరియు స్థిర సంజ్ఞలు. పూర్వాత్రయం (పుబ్బ, పూర్వాషాడ, పూర్వాభాద్ర) మఘ, భరణి ఇవి ఉగ్రమరియు క్రూర సంజ్ఞలు. శ్రవణ, ధనిష్ఠ, శతబిషం, పునర్వసు, స్వాతి ఇవి చర మరియు చల సంజ్ఞలు. అశ్విని, హస్త, పుష్యమి, అభిజిత్తు ఇవి లఘు మరియు క్షిప్రసంజ్ఞలు. అనూరాధ, రేవతి, మృగశిర, చిత్త, ఇవి మృదు మరియు మైత్ర సంజ్ఞలు. కృత్తిక, విశాఖ ఇవి మిశ్ర మరియు సాధారణ సంజ్ఞలు.

**మూలాహీంద్రశివం చ దారుణమదస్తీక్ష్ణం మునీంద్రైః స్మృతం**
**సంజ్ఞాతుల్యమిహాచరంతి సుధియః కార్యంహి సంసిద్ధయే**
**సూర్యాద్యాః స్థిరచంచలోగ్రమిలితాః క్షిప్రో మృదుర్దారుణః**
**క్షీణేన్ద్వర్కయమారరాహుశిఖినః పాపాబుధస్తైర్యుతః ॥** 3

# 3. సంస్కార ప్రకరణము

## ప్రథమ రజోదర్శన శుభాశుభ ఫలము

ఆద్యర్తౌ పౌషశుక్రోర్జ మధుశుచినభస్యా: కుయుక్సాపవారా
రిక్తామార్క్యాష్టషష్ఠ్యా: పరగృహకుపదే రాత్రిసంధ్యాపరాహ్ణే:
మిశ్రోగ్రామూలతీక్ష్ణం వివరమనరుణాల్పాధికాస్రం గరాష్టో
త్పాత: పాపస్య లగ్నం న సదరుణజరన్నీలచిత్రాంబరం చ ॥ 1

స్త్రీలకు ప్రథమరజోదర్శనము ఈ క్రింది యోగములలో అశుభ కారక మగును. అశుభమాసములు–క్షయమాసము, పుష్యము, కార్తీకము, చైత్రము, ఆషాఢము, భాద్రపదము.

యోగములు – విష్కంభము, అతిగండము, శూలము, గండము, వ్యాఘాతము, వజ్రము, వ్యతీపాతము, పరిఘ, వైధృతి.

వారములు – రవివారము, సోమవారము, మంగళవారము, శని వారము

తిథులు – 1,4,9,14,30 (అమావాస్య) 12,8,6

అశుభస్థానములు – ఇతరుల గృహములలో దూషిత ప్రదేశములో

సమయములు – రాత్రి, రెండు సంధ్యలు అపరాహ్ణకాలము (పగలు మూడవ భాగము)

నక్షత్రములు – మిశ్రసంజ్ఞక, ఉగ్రసంజ్ఞక, తీక్ష్ణ సంజ్ఞకము, అనగా విశాఖ, కృత్తిక, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, మఘ, మూల, ఆర్ద్ర, ఆశ్లేష, జ్యేష్ఠ

గండాంత (తిథి, నక్షత్ర లగ్నసంధులు) కాలము అశుభమును. ఋతు కాలములో రక్తాదులు భిన్నవర్ణముతో అత్యల్పము, అత్యధికముగా కనబడిన అశుభ కారకమగును. బవ, గర, వణిజ, విష్టి, శకుని, చతుష్పద, నాగ, కింస్తుఘ్న ఈ ఎనిమిది కరణములు అశుభము కలిగించును. దివ్య, భౌమ అంతరిక్ష ఉత్పాతములలో, పాపగ్రహ లగ్నముల 1,8,5,10,11లో అశుభమగును. ఋతు కాలములో ఎరుపుది, పాతది నీలిరంగు వస్త్రము, చిత్రవర్ణపు వస్త్రము ధరించిన అశుభమగును. పైనతెల్పిన మాస నక్షత్రాదులను విడిచి మిగిలిన మాసాదులలో ప్రథమ రజోదర్శనము శుభము కలిగించును.

విశే: నిషిద్ధసమయములో ప్రథమ రజోదర్శనమైనదానికి శాంతి తప్పక చేయవలెను. అక్షతలు, నువ్వులు, నెయ్యితో 108 మార్లు గాయత్రి మంత్రముతో హవనముచేసి యథాశక్తి స్వర్ణ గోభూమ్యాదులను దానము చేయవలెను.

# 4. వివాహ ప్రకరణము

## వరకన్యల మేలాపకములో గుణములు

**శుద్ధాం గోత్రకులాదిభిర్గుణయుతా కాంతాం పరశ్చేద్వహే**
**ద్వర్ణో వశ్యభయోనిఖేచరగణాః కూటంచ నాడీ క్రమాత్**
**వర్ణాద్యా బలినో యథోత్తర మహీందూర్ధ్వం గుణైక్యం శుభం**
**వర్ణా విప్రముఖా ఝషాదిహ వరో వర్ణోత్తమః స్యాచ్ఛుభః ॥ 1**

గోత్రకులాదులతో శుద్ధమైనది, రూపవతి, గుణవతియైన కన్యను వరుడు వివాహము చేసికొనవలెను. పాణిగ్రహణములో కన్యల కొరకు 1. వర్ణము 2. వశ్యము 3. తార 4. యోని 5. రాశీశుడు 6. గణము 7. భకూటము 8. నాడి వీటి విచారణ చేయవలెను. వాటి గుణసంఖ్యవరుసగా 1 నుండి ఒక్కొక్కటి పెరుగును. వరకన్యల మేలాపకములో 18 కన్న తక్కువ గుణములు శుభము నీయవు. 18 కన్న ఎక్కువ గుణములుండవలెను.

రాశులవర్ణ విభజనలో మీనరాశి నుండి మూడేసి రాసులు క్రమముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులగును.

| వర్ణము | రాశి | | |
|---|---|---|---|
| బ్రాహ్మణ | మీనము | కర్కాటకం | వృశ్చికం |
| క్షత్రియ | మేషము | సింహం | ధనుస్సు |
| వైశ్య | వృషభం | కన్య | మకరం |
| శూద్ర | మిథునం | తుల | కుంభం |

## వశ్యము-తార-యోని

**నుర్భక్ష్యా జలజా వశా విహరయో వశ్యా వికౌర్వ్యా హరే**
**రస్యాలిర్న శుభోనురబ్జహరయో నేష్టాః స్యురన్యజ్ఞనాత్**
**భే గణ్యేజ్మహృతే మిథస్త్రగశరాః శేషం న సచ్చాశ్విభా**
**దశ్వేభావ్యహిభోగినః శ్వవృషభుజ్మేషాఖు భుగ్ద్వయున్దరాః ॥ 2**

నరరాశులకు జలరాశులు భక్ష్యములగును. సింహరాశిని వదిలి మిగిలి చతుష్పద రాశులు నరరాశికి వశ్యములగును. సింహరాశికి వృశ్చికరాశి శత్రువు. నరరాశులకు సింహరాశి, జలరాశులు శత్రువులు, మిగిలిన వాటిని లౌకిక వ్యవహారము ననుసరించి తెలిసికొనవలెను.

## భ కూటము

**స్యాద్దేవాసురయోః కలిర్నృసురయోర్మధ్యం స్వయోః సౌహృదం**
**నైః స్వ్యంద్విద్వయకే షడష్టసు విపద్వైపుత్ర్యమర్థాంకకే**
**శేషేఽర్థా వివిధా విభైకచరణే భిన్నార్క్షరాశ్యైకకం**
**భిన్నాంఘ్ర్యైక భమేతయోర్గణఖగౌ నాడీనృదూరం న చ॥ 6**

వధూవరులకు ఒకేగణమైన వివాహము శుభము నిచ్చును. పరస్పరము ప్రేమ భావము కలుగును. రాక్షస మనుష్య గణములలో వివాహము మృత్యుకారకమగును. దేవ రాక్షస గణములలో వివాహము కలహకారణమగును. మనుష్య దేవగణములలో వివాహము ఇరువురిలో సమభావమును కలిగించును. వర కన్యారాశులు పరస్పరము ద్విద్వాశములైన దారిద్ర్యకారక మగును. షడష్టకములైన మృత్యుకారకమగును. 3-11, 4-10, 7-7 లేక ఒకేరాశియైన వధూవరులిరువురు సుఖమును భోగభాగ్యములను పొందెదరు.

## గణ-గ్రహమైత్రి-నాడి ఆది దోషముల పరిహారము

1. వధూవరుల రాశులు ఒకటేయైన నక్షత్రములు వేరు వేరైన
2. ఒకే నక్షత్రమై రాశులు భిన్నమైన
3. ఒకే నక్షత్రమైన పాదములు భిన్నమైన వివాహములో గణాది దోషములు కలుగవు.

## షడష్టక ద్విర్ద్వాదశ పరిహారము - నాడీ దోషము

**షట్కాష్టే సమభం చ షష్ఠసహితం చేచ్ఛోభనం స్యాత్సమం**
**భం ద్విర్ద్వాదశకే ద్వితీయసహితం శ్రేష్ఠం స్త్రియాయుగ్ఘరిః**
**మూలేంద్రార్కభపాశ్యజైకచరణాత్యార్యమేశాశ్విభై**
**ర్యామ్యేన్ద్వీజ్యభమిత్ర భాగ్యవసుభత్వాష్ట్రాంబ్వహిర్బుధ్న్యభైః 7**

వర-కన్యల రాశులు పరస్పరము 6-8వయైన 6వరాశి సమరాశియైన (వృ,క,కన్య,వృశ్చి,మకరము,మీనము) 8వరాశి విషమరాశియైన (మే, మి, సిం, తుల, ధనుస్సు, కుంభము) దోషముండదు. అనగా 2-9, 4-11, 6-9, 8-3, 10-5, 12-6 రాశులకు షడష్టక దోషముండదు. 2-12 లలో రెండవరాశి సమరాశి 12వరాశి విషమరాశియైన ద్విర్ద్వాదశ దోషము కలుగదు. అనగా 12-1, 2-3, 4-5, 6-7, 8-9, 10-11 రాశులు ద్విర్ద్వాదశములైనప్పటి మిత్ర ఏకాధిపత్యము లుండుటచే అశుభముకలుగదు.

# 5. అగ్న్యాధాన ప్రకరణము

## అగ్న్యాధాన ముహూర్తము

అగ్న్యాధానమవాది దారసమయే దాయాద్యకాలేపరై
ర్దీశాగ్నిధ్రువశాక్ర పుష్యమృగపౌష్ణైర్వ్యబ్జలగ్నాంశయోః
జీవేంద్వర్కకుజైః సుతర్ధిగురుకేంద్రస్థైరనస్తంగతైః
స్వోచ్చేష్టర్క్షగతైః పరైరుపచయైర్విత్తాద్యశుద్ధౌ బుధైః ॥ 1

అనేకమంది విద్వాంసుల మతానుసారము చతుర్థీ కర్మ తర్వాత, ఇతర ఆచార్యుల మతానుసారము సోదరుల ధనమును పంచుకొనునపుడు అగ్రి హోత్ర కర్మను చేయవలెను.

## అగ్నిహోత్ర నక్షత్రములు

విశాఖ, కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, జ్యేష్ఠ, పుష్యమి, మృగశిర, రేవతి.

## అగ్నిహోత్ర లగ్నములు

మేష, వృషభ, మిథున, సింహ, కన్య, తుల, వృశ్చిక, ధను, కుంభములు

## అగ్నిహోత్రమునకు గ్రహస్థితి

గురుడు, చంద్రుడు, సూర్యుడు, కుజుడు, వీరు నలుగురు స్వగృహము, ఉచ్చ లేక మిత్రగృహములో నుండవలెను. అస్తంగము కాకూడదు. లగ్నము నుండి 2,8,12 స్థానములను వదిలి మిగిలిన స్థానములలో నుండవలెను.

మిగిలిన గ్రహములు : శని, శుక్ర, బుధులు లగ్నము నుండి 3,6,10,11 స్థానములలో, లగ్న ద్వితీయ స్థానములు పాపగ్రహ రహితములై ఉన్న అగ్నిహోత్రము శుభము నిచ్చును.

**ఐదవ అగ్న్యాధానముహూర్తము సమాప్తము**

❖ ❖ ❖

# 6. గృహ ప్రకరణము

## గ్రామ శుభాశుభ విచారము

**నామార్క్షాద్విసుతాంక దిగ్భవగతో గ్రామః శుభోஉన్యోஉన్యథా**
**తత్కోణేంஉత్యభువాం శుభం నివసతాం దోషః పరేషామలమ్**
**కన్యాకర్కిధనుస్తులాక్రియఘటాః కౌర్వ్యండజౌ యామ్యతో**
**మధ్యేஉన్యే న వసంత్యథేంద్రకకుభోవర్ణాః స్యురోజస్వినః** **1**

వ్యక్తి నామరాశికి గ్రామరాశి 2వ, 5వ, 9వ, 11వ దైన ఆ వ్యక్తికి ఆ గ్రామము శుభకారకమగును. లేనియెడల అశుభము నిచ్చును. రాశిగణన వలన గ్రామములో కోణభాగములందు అంత్య వర్ణమువారు, మధ్యలో ఉన్నత వర్ణము వారు నివసించిన శుభము కలుగును.

### రాశి భేదముతో దిగ్విభాగచక్రము

| వాయవ్యము | | ఉత్తరము | | ఈశాన్యము |
|---|---|---|---|---|
| | తుల | మేషము | కుంభము | |
| పశ్చిమము | ధనుస్సు | మకరం మిథునం<br>మధ్య<br>సింహం వృషభం | వృశ్చికము | తూర్పు |
| | కర్కాటకము | కన్య | మీనము | |
| నైరుతి | | దక్షిణము | | ఆగ్నేయము |

గ్రామములో ఉపరోక్త దిశలలో తెల్పిన భాగములలో ఆయా రాశులవారు నివసించిన శుభము కలుగును.

### వర్గభేదముతో దిగ్విభాగము

| వాయవ్యము | | ఉత్తరము | | ఈశాన్యము |
|---|---|---|---|---|
| | 'ప'వర్గు | 'య'వర్గు | 'శ'వర్గు | |
| పశ్చిమము | 'త'వర్గు | | 'అ'వర్గు | తూర్పు |
| | 'ట'వర్గు | 'చ'వర్గు | 'క'వర్గు | |
| నైరుతి | | దక్షిణము | | ఆగ్నేయము |

# 7. యాత్రా ప్రకరణము

## యాత్రా కాలజ్ఞానము

వారే చోపచయావహస్య సుదశాస్విష్టప్రయాణం జగుః
కర్ణాన్త్యాదితిభద్విశేషు మృగమైత్రార్కేషు నో జన్మభే
సార్పార్ద్రాగ్నియమాజపాదపితృషు త్వాష్ట్రత్రయే చాశుభం
రిక్తా పర్వ గుహాష్టమీ హరి సితాస్యేషు జ్ఞశుక్రోన్ముఖమ్॥ 1

మనుష్యుని జన్మకాలిక శుభగ్రహదశ, అంతర్దశ, ప్రత్యంతర్దశలు వచ్చినపుడు యాత్రచేసిన శుభము కలుగును.

యాత్రా నక్షత్రములు – శ్ర, ధ, రే, అ, పున, పుష్య, మృగ, అను, హస్త, ఈ 9 నక్షత్రములు యాత్ర చేయునపుడు ప్రశస్తమైనవి. జన్మనక్షత్రము మంచిది కాదు. పై 9 నక్షత్రములలో జన్మనక్షత్రమున్న యాత్ర చేయరాదు.

అశ్లేష, ఆర్ద్ర, కృ, భ, పూభా, మఘ, చిత్త, స్వాతి, విశా, ఈ 9 నక్షత్రములలో యాత్ర చేయరాదు. 4,9,14 తిథులు పూర్ణిమ, అమావాస్య, షష్ఠి, అష్టమి, ద్వాదశి, శుక్లపాద్యమి, ఈ 9 తిథులలో యాత్రచేయరాదు. బుధ శుక్రులుదయించు దిశలో యాత్ర చేయరాదు.

## వార నక్షత్ర తిథుల దిక్శూలలు

ప్రాక్ చంద్రాసిత శక్రభం వసుపరార్ధాత్పంచభేజ్యానపాక్
పశ్చాత్కార్క సితానుదక్కుజ బుధార్యమ్ణస్త్యజేచ్ఛూలకాన్
త్రింశాష్టౌ నవభూమయోఽగ్నిగిరిశా విశ్వేషవోఽర్కాబ్ధయః
షట్శక్రాస్తిథిపర్వతా దశదృశో ప్యేతాంస్తిథీనీశతః ॥ 2

**వారనక్షత్రశూల:** సోమ, శనివారములు జ్యేష్ఠానక్షత్రములో పూర్వదిశలో గురువారము, ధ,శ,పూభా,రేవతి నక్షత్రములలో దక్షిణదిశలో, రవి, శుక్రవారములు రోహిణి నక్షత్రములో పశ్చిదిశలో, మంగళ, బుధవారములు ఉత్తర నక్షత్రములో ఉత్తరదిశలో శూల యగును. అందువలన ఈ వార నక్షత్రములలో యాత్ర చేయరాదు.

తిథిశూల – అమావాస్య అష్టమిలలో ఈశాన్య కోణములో
పాద్యమి – నవమిలలో పూర్వదిశలో
తదియ – ఏకాదశులలో అగ్నికోణములో
త్రయోదశి – పంచమిలలో దక్షిణదిశలో
ద్వాదశి – చవితులలో నైరృతి కోణములో

# 8. మిశ్ర ప్రకరణము

## రాజ్యాభిషేకము సురప్రతిష్టా ముహూర్తము

**జన్మాంగరక్షదశేశ సద్గ్రహకుజైః సార్కైర్బలిష్ఠైర్మృదు**
**క్షిప్రేజ్య ధ్రువభైః స్థిరర్ధినృతనౌ బ్యారాహ్ని భూపస్థితిః**
**స్వస్వర్క్షైః సమృదుధ్రువర్క్షచరభైః క్షిప్రైః సురస్థాపనం**
**ప్రోచుర్మాఘయుగే చ రాధయుగలే వ్యారాహ్ని పూర్వాహ్ణకే** **1**

రాజ్యాభిషేకముహూర్తము జన్మలగ్నాధిపతి, రాశ్యాధిపతి, వర్తమాన దశాధిపతి, శుభగ్రహము, కుజసూర్యులు వారందరు బలముగా నున్నపుడు మృదు సంజ్ఞక (మృ,రే,చి,అనూ) క్షిప్రసంజ్ఞక (హ,అశ్వి,పుష్యమి,అభి) జ్యేష్ఠ ధ్రువసంజ్ఞక (ఉత్తర, ఉషా, ఉభా, రేవతి) ఈ 13 నక్షత్రములలో జన్మరాశి జన్మ లగ్నములనుండి ఉపచయ (3,6,10,11) స్థానముల స్థిర, పురుష లగ్నములలో మంగళవారము వదిలి మిగిలిన వారములలో రాజ్యాభిషేకము చేసిన శుభము కలుగును.

**సుప్రతిష్ట:** ప్రతిష్ఠ చేయవలసిన దేవతకు సంబంధించిన నక్షత్రములో మృదు సంజ్ఞక (మృగ, రే, చి, అనూ) ధ్రువ సంజ్ఞక (ఉషా, ఉభా, రో) చరసంజ్ఞక (స్వాతి, పున, శ్ర, ధన, శ) క్షిప్రసంజ్ఞక (హ, అశ్వి,పుష్య,అభిజిత్తు) ఈ 17 నక్షత్రములలో మాఘ, ఫాల్గుణ, వైశాఖ జ్యేష్ఠమాసములలో మంగళవారము వదిలి మిగిలిన వారములలో పూర్వాహ్ణములో దేవ ప్రతిష్ఠచేసిన శుభము కలుగును.

**ధార్యం పస్వదితీనపంచగురుభాశ్వ్యంత్యధ్రువైర్జ్ఞత్రయే**
**జ్ఞోనే క్షాల్య మిహోఖుభక్షితమసన్మధ్యత్రిభాగేఽమ్బరమ్**
**స్త్రీ రక్తాంబర భూషణేఽత్ర విభృయాద్వ్యాదిత్య పుష్యధ్రువే**
**శ్వేతేఽబ్జో రుణరుక్మయోః కుజరవీ కృష్ణేశనిః శస్యతే** **2**

**వస్త్రధారణముహూర్తము:** ధ,పున,హ,చి,స్వా,విశా,అను,పుష్య, అశ్వి,రే,ఉత్తర, ఉషా, ఉత్తరాభాద్ర, రో, ఈ 14 నక్షత్రములలో బుధ,గురు శుక్రవారములలో నూతన వస్త్రములను ధరించవలెను.

వస్త్రప్రక్షాళనము- బుధవారము వదిలి మిగిలినవారములు, నక్షత్రము లలో వస్త్రప్రక్షాళనము శుభము నిచ్చును.

వస్త్రము చిరిగిన కాలిన ఫలితము-వస్త్రమును మూడు భాగములు చేసిన మధ్యభాగములో ఎలుక కొరికిన, లేక కాలిన, చిరిగిన అశుభము కలుగును. మిగిలిన భాగములలో దోషములేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Muhurtamartandamu+Revised**

* * *